# జేఎన్‌టీయూహెచ్‌లో ఐడియాథాన్– ఐడియా రిఫైన్‌మెంట్ బూట్‌క్యాంప్ ప్రారంభం





నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

విద్యార్థి ఆవిష్కర్తల వినూత్న ఆలోచనలను మార్కెట్ ఆధారిత స్టార్టప్ ప్రతిపాదనలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో జేఎన్‌టీయూహెచ్ టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్ (జే–టీబీఐ) ఆధ్వర్యంలో రెండు రోజుల ఐడియాథాన్–2026 ఐడియా రిఫైన్‌మెంట్ బూట్‌క్యాంప్ గురువారం ప్రారంభమైంది. ఆగస్టు 20, 21 తేదీల్లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో 34 జట్లకు చెందిన 84 మంది విద్యార్థులు పాల్గొంటున్నారు. ఇటీవల నిర్వహించిన టెక్నో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సిరీస్‌కు కొనసాగింపుగా ఐడియాథాన్‌ను నిర్వహిస్తున్నారు. డ్రోన్లు, ఏఆర్/వీఆర్, ఐఓటీ, సాలిడ్‌వర్క్స్ తదితర రంగాల్లో విద్యార్థులు అభివృద్ధి చేసిన సాంకేతిక పరిష్కారాలను స్టార్టప్ అవకాశాలుగా మార్చేందుకు నిపుణులు మార్గనిర్దేశం చేస్తున్నారు.మొదటి రోజు సమస్య–పరిష్కార అనుసంధానం, విలువ ప్రతిపాదన, వ్యాపార నమూనా, బిజినెస్ మోడల్ కాన్వాస్, బిల్డ్–మెజర్–లెర్న్ విధానాలపై శిక్షణ ఇచ్చారు. అలాగే పిచ్ డెక్ రూప కల్పనపై సూచనలు అందించి, మెంటర్ క్లినిక్ ద్వారా జట్లకు ప్రత్యేకంగా అభిప్రాయాలు, సలహాలు అందిం చారు. కార్యక్రమంలో ఎంఓఈ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీటీఓ శ్రీకాంత్ సింగం, సెంటెల్లా ఏఐ వ్యవస్థాపకులు, సీఈఓ డాక్టర్ రియాజ్ అహ్మద్, జే–టీబీఐ సీఈఓ రాకేష్ కొప్పునూర్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రోగ్రామ్ మేనేజర్ స్వాతి ఆనందం సమన్వయం చేయగా, జే–టీబీఐ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం.ఆశా రాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండో రోజు వెంచర్ క్యాపిటల్, పెట్టుబడులు, స్టార్టప్ నిధుల అవకాశాలపై అవగాహన కల్పించడంతో పాటు షార్ట్‌లిస్ట్ చేసిన జట్లతో పిచ్ అరీనా నిర్వహించనున్నారు. ఒక్కో జట్టుకు ఐదు నిమిషాల పిచ్, మూడు నిమిషాల జ్యూరీతో పరస్పర చర్చ, రెండు నిమిషాల మూల్యాం కనానికి సమయం కేటాయించారు. ఆగస్టు 21న ప్రపంచ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ముగింపు కార్యక్రమంలో విజేతలను ప్రకటించి, ఎంపికైన జట్లకు ధ్రువపత్రాలు అందజేయనున్నారు.

# జేఎన్‌టీయూలో రెండురోజుల సదస్సు ప్రారంభం



సదస్సును ప్రారంభిస్తున్న జేటీబీఐ డైరెక్టర్ ఆశారాణి

బాలానగర్: విద్యార్థులు తమ ఆవిష్కరణలు, ఆశాజనకమైన ఆలోచనలను మెరుగుపర్చేందుకే టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్ ఉందని జేటీబీఐ డైరెక్టర్ ఆశారాణి అన్నారు. గురువారం జేఎన్‌టీయూలో రెండు రోజుల సదస్సు ప్రారంభ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్టార్టప్ అవకాశాలను మార్చడానికి ఆచరణాత్మక వేదిక అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ స్వాతి ఆనందం, పాల్గొన్నారు.

# జేఎన్‌టీయూలో ఐడియా థాన్–2026

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్ (జే-టీబీఐ) ఆధ్వర్యంలో గురువారం ఐడియా థాన్-2026 రెండోదశ రెండోరోజు కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. 84 మంది విద్యార్థులతో 30 బృందాలను ఎంపిక చేయగా వారి వినూత్న ఆలోచనలపై సమీక్షించారు. విద్యార్థులను పరిశోధనలు, కొత్త ఆవిష్కరణల దిశగా ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. జే-టీబీఐ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆశారాణి కార్యక్రమాన్ని ప్రారంభించగా ఎంవోఈ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి శ్రీకాంత్, సెంటెల్లా ఏఐ సీఈవో డాక్టర్ రియాజ్ అహ్మద్ మాట్లాడారు. కార్యక్రమంలో జే-టీబీఐ ప్రతినిధి రాకేష్, ప్రోగ్రామ్ మేనేజర్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.